


# మనం వరంగల్

ఉమ్మడి జిల్లా అనుబంధం

శనివారం, ఆగస్టు 19 2023 పేజీలు


### పారదర్శకంగా
## సంక్షేమ పథకాల అమలు

- విడతల వారీగా అర్హులైన ప్రతీ ఒక్కరికి దళిత బంధు, గృహలక్ష్మీ పథకాలు
- గ్రామాలలో ప్రజలకు అర్థమయ్యేలా స్థానిక ప్రజా ప్రతినిధులు వివరించాలి
- నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే అరూరి





**వరంగల్, ఆగస్టు 18, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చూడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ పథకాలను అర్హులైన పేదలకు అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నారని తెలిపారు. హన్మకొండ హంటర్ రోడ్డులోని సీఎస్ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన వర్దన్నపేట నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తో కలిసి బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్దన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా -మిగతా 2లో

### అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు,
## బీఆర్ఎస్‌తోనే ప్రజలకు మేలు

- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- వెంకటాపురం గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే చల్లా..కలెక్టర్ ప్రావీణ్య..
- గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనం, మహిళ భవనం, సీసీ రోడ్లు ప్రారంభం..
- అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటనష్ట పోయిన 142 మంది రైతులకు రూ 14 లక్షల 37 వేల విలువైన నష్టపరిహారం చెక్కులు అందచేత





వరంగల్, ఆగస్టు 18, మనం న్యూస్ : అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలో పాలన సాగిస్తున్నారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం సంగెం మండలం వెంకటాపురం గ్రామంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా రూ 70 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, మహిళా భవనం, గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీతోనే పేద ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో పథకాలు అమలు చేయడంతో పాటు అభివృద్ధిలో తెలంగాణను సీఎం కేసీఆర్ నంబర్ వన్‌గా నిలిపారన్నారు. రానున్న -మిగతా 2లో

### విరివిగా మొక్కలు నాటాలి..
## పర్యావరణాన్ని కాపాడాలి

**-కలెక్టర్ ప్రావీణ్య**





**వరంగల్, ఆగస్టు 18, మనం ప్రతినిధి :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో నవజీవన్ సొసైటీ, మారి స్వచ్ఛంద సంస్థ, ప్రజ్వల రైతు ఉత్పత్తిదారుల కంపెనీ వారు మారి సంస్థ కార్యాలయం ఆధ్వర్యంలో 32 వేల మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య పాల్గొని 32 వేల మొక్కలు నాటే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. పర్వతగిరి మండలంలో గత 20 సంవత్సరాలుగా ఈ ఎన్జీవో కొనసాగడం చాలా ఆనందదాయకమని అన్నారు. ఈ సంస్థచే తయారు చేయ బడిన వరంగల్ గోల్డ్ -మిగతా 2లో

## రాజకీయ బిక్ష పెట్టిన మీ రుణం తీర్చుకుంటా

- ఎమ్మెల్సీ కడియం శ్రీహరి
- కడియం సమక్షంలో బిజెపి కాంగ్రెస్ నుండి 500 మంది చేరిక





**స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 18, మనం న్యూస్ :** 1994 లో రాజకీయ బిక్ష పెట్టిన నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి హామీ ఇచ్చారు. స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం ముఖ్య కార్యకర్తల సమావేశం సీనియర్ నాయకుడు చింతకుంట్ల నరేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థుల మొదటి జాబితా వెలువడనున్న నేపథ్యంలో నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ప్రత్యేకత సంతరించుకుంది. పెద్ద సంఖ్యలో కడియం శ్రీహరిని కలవడానికి -మిగతా 2లో

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే అరూరి



**భీమారం, ఆగస్టు 18, మనం న్యూస్ :** ఎర్రగట్టు గుట్ట ఎంఎస్ఆర్ గార్డెన్స్ లో జరిగిన నాగారం గ్రామానికి చెందిన సందరాజు సంతోష్ కుమార్తె నూతన వస్త్ర పుష్పాలంకరణ కార్యక్రమానికి బిఅర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## పారదర్శకంగా...

**మొదటి పేజీ తరువాయి.....** ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన పేదప్రజలకు అందించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తోందని తెలిపారు. దళిత బంధు, గృహలక్ష్మి పథకాలు నిరంతరం కొనసాగుతాయాని తెలిపారు. విడతల వారీగా అర్హులైన ప్రతీ ఒక్కరికి ఈ పథకాలు అందుతాయని వివరించారు. ప్రజలు ఆందోళనలో ఉన్నారని వారికీ అర్థం అయ్యే విధంగా స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పథకాల అమలు తీరును వివరించాలని సూచించారు. నియోజకవర్గానికి కేటాయించిన యూనిట్లను మండలాలు, గ్రామాల జనాభా ప్రాథిపతికన అందే విధంగా అందే విధంగా చర్యలు తీసుంటున్నట్లు తెలిపారు. లబ్ధిదారుల ఎంపికలో ప్రజా ప్రతినిధులు పారదర్శకంగా వ్యవహారంచాలని సూచించారు. దీనిపై ఎవరు ఎలాంటి అపోహలకు, ఆందోళనలకు గురి కావద్దని వెల్లడించారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని అభివృద్ధి పనులపై ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మార్నెని రవీందర్ రావు, హన్మకొండ జిల్లా రైతు బందు సమితి అధ్యక్షురాలు లలితా యాదవ్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, కార్పొరేటర్లు, ఎంపిపిలు, జడ్పీటీసీలు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విరివిగా మొక్కలు నాటాలి..



**మొదటి పేజీ తరువాయి...** అనే పేరుతో సేంద్రియ ఎరువును తయారు చేయడం, 15600 మంది రైతులకు అన్ని విధాల సేవలు అందిస్తుందని, ట్రావెలింగ్ ఖర్చులు రైతులకు అనుకూలంగా ఉండేలా ఈ సంస్థ నిర్వహణ ఉందని అందుకు జిల్లా కలెక్టర్ వారిని అభినందిస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సంస్థను మహిళ సమాఖ్య గ్రూప్ లు ఇదే స్ఫూర్తి తో ముందుకు తీసుకు వెళ్లాలని అన్నారు. మొక్కలు పెంచే కార్యక్రమంలో ఎన్జీవోలు చేసే కార్యక్రమాలు, ప్రభుత్వం తరపున చేసే కార్యక్రమాలు ఒకే విధమైన యాక్షన్ ప్లాన్ తో ముందుకు వెళ్లినట్లు అయితే సక్సెస్ మన ముందు ఉంటుందని అన్నారు. ఒక్క పర్వతగిరి మండలం మాత్రమే కాకుండా వరంగల్లు జిల్లా మారుమూల ప్రాంతాల రైతులు, తెలంగాణ లోని వివిధ జిల్లాల రైతులకు ఈ సంస్థ సర్వీసెస్ అందచేస్తున్నందుకు వారిని అభినందించారు. ఇలాగే స్థిరమైన, దృఢమైన సంకల్పంతో మహిళ సమాఖ్య గ్రూపులు వారి ప్రతిభ ను ఇదే స్ఫూర్తి తో అచరించినట్లు అయితే వ్యవసాయ కార్యకలాపాలలో అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొక్కలను పెద్ద మొత్తంలో నాటాలని, తద్వారా పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. అదేవిధంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయ పద్ధతులతో రైతులు వ్యవసాయం చేసినట్లయితే రైతులకు ఖర్చులు తగ్గి, ఆదాయం పెరుగుతుందని అన్నారు. రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పచ్చి రొట్ట ఉపయోగించినట్లయితే పర్యావరణాన్ని కాపాడటం తోపాటు రైతుల ఖర్చులు తగ్గి ఫల సాయం పెరుగుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సొసైటీ నర్సరీని పర్యవేక్షించారు. నర్సరీ లో పెంచే మొక్కలు చాలా బాగున్నాయని, భవిష్యత్తులో పండ్ల మొక్కలను రైతుకు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసిఓ సంజీవరెడ్డి డిఆర్డిఓ సంపత్ రావు, వరల్డ్ వైజ్ ఫండ్ ఇండియా అసోసియేట్ డైరెక్టర్ వంశీ కృష్ణ, తహశీల్దార్ వెంకటస్వామి, ఎంపిడిఓ సంతోష కుమార్, ప్రజ్వల సంస్థ అధ్యక్షులు ఎర్రబెల్లి ప్రకాష్ రావు, నవ జీవన్ సొసైటీ అధ్యక్షులు వెంకన్న, ప్రాజెక్టు మేనేజర్ ఇన్నారెడ్డి, మారి స్వచ్ఛంద సంస్థ నవజీవన్ సొసైటీ సీఈఓ రామ్మూర్తి, సొసైటీ సంఘ సభ్యులు, రైతుకు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు...

**మొదటి పేజీ తరువాయి....** రొజుల్లో ప్రజలు బీఆర్ఎస్కు తప్ప ఏ పార్టీకి మద్దతు ఇచ్చే అవకాశం లేదన్నారు. మహిళల్లో ఆర్థిక చైతన్యం పెరిగి, సామాజికంగా గౌరవం దక్కేలా పారిశ్రామికవేత్తలుగా ఎదగాల్సిన అవసరం ఉందని అన్నారు. మహిళా సంఘాలను బలోపేతం చేసిన ఘనత సీఎం కేసీఆర్ కు దక్కుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు అన్ని అవకాశాలు కల్పించామని వెల్లడించారు. కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు నియోజకవర్గంలోని కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యమని పేర్కొన్నారు. సిఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసుకున్నాము. ప్రజలందరి సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

**రైతులకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం..**

రైతులకు అండగా ఎల్లప్పుడూ బిఆర్ఎస్ ప్రభుత్వం నిలిచిందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు గాను వెంకటాపురం గ్రామంలో 142 మంది రైతులకు గాను రూ.14 లక్షల 37 వేల విలువైన నష్టపరిహారం చెక్కులు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తో కలిసి పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సందర్భంగా సంగెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో ఆనాటి పాలకులు తెలంగాణలో వ్యవసాయాన్ని చిన్నచూపు చూశారని, రైతుల బాధలను అవహేళన చేశారని అన్నారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెక్కులు అందచేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు. ఒక్క సంగెం మండలంలో 7187.31 ఎకరాల పంట నష్టం వాటిల్లిందని అన్నారు. రూ 7 కోట్ల 19 లక్షలు ప్రభుత్వం రైతులకు అందిస్తున్నట్లు వారు తెలిపారు.

**మండలంలోని రహదారులకు మహర్దశ రూ 18 కోట్ల 45 లక్షలతో 6 రోడ్లకు నిధులు మంజూరు ...**

సంగెం మండలంలో పలు గ్రామాలకు అనుసంధానంగా ఉండే 6 రహదాలకు రూ 18 కోట్లు 45 లక్షల నిధులు మంజూరు కావడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. అడగగానే నిధులు మంజూరు చేసిన సిఎం కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

రహదారుల వివరాలు :

రూ 4 కోట్ల 65 లక్షలతో గవిచర్ల నుండి సంగెం వరకు వయా కొత్తగూడెం.

రూ 4 కోట్ల 80 లక్షలతో లోహిత నుండి గోపనపల్లి వరకు.

రూ 4 కోట్ల 5 లక్షలతో వంగరపల్లి పిఆర్ రోడ్డు నుండి ఊకల్ ఆర్ అండ్ బి రోడ్డు వరకు.

రూ 3 కోట్ల 50 లక్షలతో సంగెం నుండి గవిచర్ల వరకు వయా కుంటపల్లి.

రూ 1 కోటి 5 లక్షలతో జెడ్పీ రోడ్డు నుండి కాట్రపల్లి వయా వడ్డెరగూడెం.

రూ 40 లక్షలతో పిడబ్ల్యూడి రోడ్డు నుండి కుంటపల్లి వరకు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతుబంధు కన్వీనర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ బిక్ష పెట్టిన మీ రుణం తీర్చుకుంటా

**మొదటి పేజీ తరువాయి...** వచ్చిన మహిళలు పురుషులు డప్పు కళాకారులు వివిధ కుల సంఘాల పెద్దలు కార్యకర్తలు ఆయనను కలిసి మా నాయకుడు మా దగ్గరికి చేరుకుంటున్నాడు జై కడియం శ్రీహరి జై చంద్రశేఖర రావు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసి డప్పు చప్పులతో ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాటాడుతూ 1994, 1999, 2008 ఎన్నికల్లో ఆశీర్వదించిన మీరు 2014లో ఎంపీగా, 2015, 2021లో ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా మీకు తల వంపులు తేకుండా నీతి, నిజాయితీగా పనిచేశానన్నారు.

పేద కుటుంబం నుంచి వచ్చిన నేను పేదల కష్టసుఖాలలో పాలుపంచుకునేందుకు కృషి చేశాను తప్ప అధికారాన్ని అడ్డుపెట్టుకొని అడ్డగోలుగా సంపాదించలేదన్నారు. పార్టీ, పార్టీ అధినేత తీసుకునే ఏ నిర్ణయానికైనా తాను కట్టుబడి ఉంటానని అవకాశం ఇస్తే మీ ఆశీర్వాద బలంతో గెలిచి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకునేందుకు నిండు మనసుతో ఆశీర్వదించాలన్నారు. గన్ పూర్ అభివృద్ధిలో ఎన్నో పనులు చేశానని మోడల్ కాలనీ విద్యుత్ సబ్ స్టేషన్ పోలీస్ స్టేషన్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆర్టీసీ బస్టాండ్ జూనియర్ కళాశాల ప్రతి గ్రామములో వాటర్ ట్యాంకు ప్రతి పాఠశాలలో అదనపు గదులు సిసి రోడ్లు కుల సంఘాలకు కమ్యూనిటీ హాల్లో ఇలా చెప్పుకుంటూ పోతే నేను రాకముందు ఎలా నియోజకవర్గంలో నేను వచ్చిన తర్వాత ఎలా ఉందో ఆనాడు నాతో పని చేసిన నాయకులకు కార్యకర్తలకు తెలుసునని ఆయన అన్నారు

పోరాటాలు, త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో గతాన్ని గడిచిన తొమ్మిదేళ్లతో పోల్చుకుంటే జరిగిన అభివృద్ధి మన కళ్ళ ముందు ఉందన్నారు. గత ప్రభుత్వాలతో పోల్చుకుంటే టిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని చూసి మరో మారు టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. నిరంతర విద్యుత్తు, రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి మొదలైన పథకాలను అమలు చేసిన ఏకైక ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వానిది అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ను విమర్శించే కాంగ్రెస్, బిజెపి పార్టీలు వారు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఈ పథకాలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రజలు ప్రశ్నించాలన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి అని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బెలీద వెంకన్న, శివుని పల్లి ఎంపీటీసీ బుర్ల లతశంకర్, సర్పంచ్ పోగుల సారంగపాణి, ఎంపీటీసీగన్ను నరసింహులు, జగన్ మాజీ సర్పంచ్ బచ్చయ్య నీరటి ప్రభాకర్, నీల గట్టయ్య, పెసరు సారయ్య, మాజీ ఎంపీటిసిలు.గోనెల ఉపేందర్, డాక్టర్ జైహింద్, రెడ్ల సోమయ్య, ఎండి యాకుబ్ పాషా. మాజీ ఎంపీటీసీ గుర్రం ఫాతి కుమార్ మాజీ జెడ్పిటిసి.రాజేష్ నాయక్, ఎల్మకంటి నాగరాజు, జీడి రమేష్, జోసెఫ్, జీడి ప్రసాద్ వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు మహిళలు. మోడల్ కాలనీ. రైల్వే కాలనీ ముదిరాజ్ కాలనీ మెయిన్ బజార్ .ఎస్సీ కాలనీ. ఇంద్ర నగర్ కాలనీ. రజకులు పాల్గొన్నారు.

# దేశానికే దిక్సూచిగా తెలంగాణను నిలిపిన ఘనత కేసీఆర్ ది



**వరంగల్, ఆగస్టు 18, మనం ప్రతినిధి :** దేశానికే దిక్సూచిగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం నడికూడ మండలంలో చర్లపల్లి, రాయపర్తి, నడికూడ గ్రామాలలో వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. పర్యటనలో భాగంగా రూ 3 కోట్ల 68 లక్షల 90 వేలతో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన , ప్రారంభోత్సవం చేశారు. చర్లపల్లి గ్రామంలో రూ 20 లక్షలతో గ్రామపంచాయతీ భవనం, రూ 33.90 లక్షలతో ప్రాథమిక పాఠశాలలో పూర్తయిన మౌలిక వసతుల కల్పన పనుల ప్రారంభం, రాయపర్తి గ్రామంలో రూ 2 కోట్ల 75 లక్షలతో రాయపర్తి గ్రామం నుండి నడికూడ గ్రామం వరకు నూతన బిటి రోడ్డు పనులకు శంఖుస్థాపన, నడికూడ గ్రామంలో రూ 20 లక్షలతో మహిళ భవనం, రూ 20 లక్షలతో గ్రామపంచాయతీ భవనం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా నడికూడ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశానికే దిక్సూచిగా మారాయని అన్నారు. నాడు వ్యవసాయం దండగ అని గత పాలకులు అన్నారు. నేడు కేసీఆర్ కృషితో వ్యవసాయం అద్భుత ప్రగతి సాధించిందని వివరించారు. నాడు కరువు కాటకాలతో కటకటలాడిన తెలంగాణ నేడు కల్పతరువుగా మారిందని, భూముల రూపురేఖలు మారిపోయి నేడు సిరుల పంటలు పండుతున్నాయని పేర్కొన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం సీఎం కేసీఆర్ రుణమాఫీ చేశారని తెలిపారు. సమైక్య రాష్ట్రంలో ఆనాటి పాలకులు తెలంగాణలో వ్యవసాయాన్ని చిన్నచూపు చూశారని, రైతుల బాధలను అవహేళన చేశారని అన్నారు. మహిళల్లో ఆర్థిక చైతన్యం పెరిగి, సామాజికంగా గౌరవం దక్కేలా పారిశ్రామికవేత్తలుగా ఎదగాల్సిన అవసరం ఉందని అన్నారు. మహిళా సంఘాలను బలోపేతం చేసిన ఘనత సీఎం కేసీఆర్ కు దక్కుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు అన్ని అవకాశాలు కల్పించామని వెల్లడించారు. కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు నియోజకవర్గంలోని కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యమని పేర్కొన్నారు.

## పాపన్న గౌడ్ చిత్రపటానికి నివాళులు అర్పించిన మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్యే అరూరి



**వరంగల్ టౌన్, ఆగస్టు 18, మనం న్యూస్ :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని హన్మకొండ సిఎస్ఆర్ గార్డెన్స్ లో ఆయన చిత్రపటానికి రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, బిఅర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ బహుజన అత గౌరవానికి ప్రతీకగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాజిక సమానత్వం కోసం చేసిన కృషి చరిత్రలో నిలిచి పోతుందని కుల మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలనే ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలో పోరాడిన వ్యక్తి పాపన్న గౌడ్ ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు, జిల్లా రైతు బందు అధ్యక్షురాలు ఏల్లవుల లలితా యాదవ్, జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 18, మనం న్యూస్ :** మండలంలోని తాటికొండ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న 373 వ జయంతి వేడుకలు అధికారికంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి గౌడ సంఘంఅధ్యక్షుడు బొంగోనియాదగిరి అధ్యక్షతవయించగా ముఖ్యఅతిథిగా వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి హాజరై సర్దార్ సర్వాయి పాపన్న ఆవశ్యకతపై వివరిం చారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రాపోలు మధుసూదన్ రెడ్డి గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి ఐలోని సుధాకర్, సర్పంచ్ చల్లా ఉమా సుధీర్ రెడ్డి, ఉప సర్పంచ్ మారపాక రాములు, గౌడ సంఘం అధ్యక్షుడు బొంగోని యాదగిరి, ఉపాధ్య క్షుడు దేశిని రమేష్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పొన్నం శ్రీనివాస్, నాయకులు, సానాది రాజు, ఉమ్మగొని రాజు, రేకుల రాజు, రవి, రాజు పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు, సిద్దుల సుదర్శన్, ఎడమ శంకర్, ఐలోని శ్రవణ్, రొయ్యల కనకయ్య, కోరు కొప్పుల మహేందర్, బూరుగు రవి, ఉమ్మగొని యాకయ్య, మోడం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డిని సస్పెండ్ చేయాలి

**నర్మెట్ట, ఆగస్టు 18, మనం న్యూస్ :** గిరిజనులను వర్గీకరణ చేస్తామంటూ అసంధర్భ వాక్యాలు చేసిన ఎంపి టిపిసిసి అధ్యక్షుడు అనుముల రేవంత్ రెడ్డిని పదవి నుండి తొలగించాలని సేవాలాల్ సేన అధ్యక్షుడు ధరావత్ రమేష్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నర్మెట్ట చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన, ఆదివాసీ, లంబాడా కులాలను విడదీసి చిచ్చు పెట్టాలని చూస్తే కాంగ్రెస్ పార్టీ మూల్యం చెల్లించుకోక తప్పదని గిరిజనుల ఐక్యతను అవమానపరచడమేనని అన్నారు. కులాల గురించి అవగాహన లేకుండా మాట్లాడడం ఎస్టీ వర్గీకరణ తేరపైకి తేవడం రాజకీయ కుట్రగా భావించాల్సి వస్తుందని కాంగ్రెస్ తన వైఖరిని స్పష్టం చేయాలని అన్నారు.

# పదవి బాధ్యతలు స్వీకరించిన ఆర్టీసీ డిపో మేనేజర్‌కి శుభాకాంక్షలు

**-బిఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి నాయక్**



**స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 18, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థ టిఎస్ ఆర్టీసీ వరంగల్-1 డిపో మేనేజర్ నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన డిపో మేనేజర్ కి భారత రాష్ట్ర సమితి అనుబంధ విద్యార్థి విభాగం బిఆర్ఎస్వీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి నాయక్ డిపో మేనేజర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం లకావత్ చిరంజీవి నాయక్ మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని పాఠశాల, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు వివిధ గ్రామాలకు ఆర్టీసీ బస్సులు పూర్తి స్థాయిలో సర్వీసులు లేకపోవడంతో విద్యార్థులు దూరప్రాంతాల నుండి రావడానికి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు చదువుకు దూరం అయ్యే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. కళాశాలకు, పాఠశాలకు ఉన్నత చదువులు చదువుకోవడానికి వెళ్లాలంటే ప్రైవేటు వాహనాల్లో ప్రయాణం చేయడానికి నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. వివిధ గ్రామాల నుండి విద్యార్థులు, వ్యాపారులు, రైతులు ఘనపూర్ డివిజన్ కేంద్రానికి రావాలంటే భారీ మొత్తంలో ప్రైవేట్ వాహనాల్లో అధికంగా చార్జీలు వసూలు చేస్తున్నాయని అన్నారు. గత్యంతరం లేక తప్పని పరిస్థితుల్లో ప్రైవేటు వాహనాల్లో వెళ్లడం తప్పడం లేదని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల గ్రామాలకు రోడ్ సర్వే చేయించి విద్యార్థుల సౌకర్యం కొరకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

# సృజనోత్సవ్ 2023 అవార్డ్స్ ఫంక్షన్‌లో పాల్గొన్న ఈవి శ్రీనివాస్ రావు







**హనుమకొండ, ఆగస్టు 18, మనం న్యూస్ :** హైదరాబాద్ రవీంద్ర భారతి లో స్వర్ మహతి కళా పరిషత్ ఆధ్వర్యంలో సృజనోత్సవ్ 2023 అవార్డ్స్ ఫంక్షన్ జరిగింది. ఈ ఫంక్షన్ కి ముఖ్య అతిథిగా పద్మశ్రీ డా ఎల్లా వెంకటేశ్వర్ రావు, సోషల్ అక్టివిస్ట్ ఈవి శ్రీనివాస్ రావు అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఈవి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ భారత దేశ సనాతన కళలను పరిరక్షించి భావితరాలకు అందజేయాలని అన్నారు. ఇటువంటి వేడుకలు ఏర్పాటు చేయడం ద్వారా చిన్నారులకు ప్రోత్సాకరంగా ఉంటుందన్నారు. అతిథిగా పాల్గొన్న పద్మశ్రీ డా ఎల్లా వెంకటేశ్వర్ రావు లాంటి గొప్ప వ్యక్తి ప్రక్కన కూర్చునే అవకాశం రావడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. అదేవిదంగా సృజనోత్సవ్ 2023 అవార్డ్స్ లో పాల్గొని అవార్డ్స్ తీసుకున్న దేశం లోని అన్ని రాష్ట్రాల కళాకారులకు అవార్డ్స్ అందచేసి వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా స్వర్ మహతి కళా పరిషత్ అధ్యక్షుడు డా బి ఆదిత్య కిరణ్ కి నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ అవార్డ్స్ ఫంక్షన్ లో పద్మశ్రీ డా ఎల్లా వెంకటేశ్వర్ రావు, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ, డా ఆదిత్య కిరణ్ జి, సోషల్ అక్టివిస్ట్ ఈవి శ్రీనివాస్ రావు ను శాలువా, మెమెంటో తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ సిటీ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ మిరియాల రాఘవ రావు, తెలంగాణ ఎడ్యుకేషన్ డెవెలప్ మెంట్ సొసైటీ చైర్మన్ బి బెంజమిన్, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ, సుమన్ టివి చీఫ్ ఎడిటర్ బి. కేశవా రావు, వివి బిజినెస్ గ్రూప్ చైర్మన్ వైవివిఎస్ లక్ష్మణ్ కుమార్, సెక్రటరీ, హిందూస్తాన్ ఆర్ట్స్ అండ్ మ్యూజిక్ సొసైటీ కలకత్తా ప్రోసెంజిత్ పొద్దార్ , డిపిఎస్ వరంగల్ చైర్మన్ వి రవి రెడ్డి, నాడెం శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు. 300 మంది అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు. శ్రీ శివసాయి కూచిపూడి డాన్స్ ఇన్స్టిట్యూట్ హనుమకొండ నుండి 11 మంది అవార్డ్స్ (డాన్స్ ఇన్స్ట్రక్టర్ దివ్య ఆధ్వర్యంలో) అందుకున్నారు. డాన్స్ కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## మహాలక్ష్మి మినీ ఫంక్షన్ హాలును ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరూరి



**హసన్‌పర్తి, ఆగస్టు 18, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ 66వ డివిజన్ హసన్‌పర్తి లోని నల్లగట్టుగుట్ట ఎదురుగా మహాలక్ష్మి మినీ ఫంక్షన్ హాలును శుక్రవారం వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరూరి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్, ఫంక్షన్ హాల్ యజమాని సంపత్, మరియు బిఆర్ఎస్ నాయకులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శివకుమార్ నాయకులు పాపిశెట్టి శ్రీధర్ ,వి.సం సురేందర్ రెడ్డి ,కందుకూరు చంద్రమోహన్ ,చకిలం రాజేశ్వరరావు, దీకొండ బిక్షపతి, వల్లాల శ్రీకాంత్ బండ జీవన్ రెడ్డి, సుభాష్, కృష్ణమూర్తి, వెలిగేటి రాజారెడ్డి, నేతలు పాల్గొన్నారు.

## సోమిడి గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న 373వ జయంతి



**కాజీపేట, ఆగస్టు 18, మనం న్యూస్ :** హనుమకొండ జిల్లా కాజీపేట పట్టణంలోని సొమిడి గౌడ సంఘం ఆధ్వర్యంలో బొల్లికొండ యాదగిరి అధ్యక్షతన 62 వ డివిజన్ లో సర్ధార్ సర్వయి పాపన్న 373 వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ బిడ్డనే కాకుండా బహుజనుల నాయకుడని, ఆయన చూపిన బాటలో నడిచి రాజ్యాధికారం చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు చిర్ర నర్సింగ్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంచు కృష్ణ, పాలడుల శివ, కటాపూర్ రాజు, పల్లగాని అమ్మయ్య, పిల్లల సుధాకర్, వెనకటేష్ గీత కార్మికులు బండి కరుణాకర్, రాజు, మోడం రాజేష్, రాంకి, భారత్, సన్నీ పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



**లింగాల గణపురం, ఆగస్టు 18, మనం న్యూస్ :** బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 జయంతి వేడుకలు మండలకేంద్రంలో గౌడ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న విగ్రహానికి పూలమాల నివాళ్ళు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల విప్లవ వీరుడు, మొగుల సామ్రాజ్యాన్ని గడగడలాడించి, గోల్కొండ కోటను పాలించిన సర్దార్ సర్వయి పాపన్న గౌడ్ అని అటువంటి యోధుల్ని బడుగులందరూ స్ఫూర్తి తీసుకొని రాజ్యాధికారం దిశగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంజ్ల ఫోరమ్ అధ్యక్షులు దూసరి గణపతి, మాజీ ఎంపీపీ భోయిని శిరీష రాజు. నవబుపేట్ ఎంపీటీసీ తీగల సిద్ధూ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ ఆంజనేయులు, ఎడ్ల రాజు గౌడ్, గవ్వల మల్లేశం, నీలం మోహన్, ఉయ్యాల మహేష్, శీను, సతీష్, చంద్రయ్య, లక్ష్మణ్, భరత్ తదితరులు పాల్గొన్నారు

## ముగిసిన క్రీడా ప్రవేశ ఎంపికలు



**వరంగల్ స్పోర్ట్స్, ఆగస్టు 18, మనం న్యూస్ :** రెండు రోజులపాటు హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో నిర్వహించిన క్రీడా వసతి గృహ ప్రవేశ ఎంపికలు శుక్రవారం ముగిసాయి. ఈ ఎంపికలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి బాల బాలికలు హాజరయ్యారు. రెండవ రోజు నిర్వహించిన ప్రవేశ ఎంపికలకు గాను 41 మంది బాలురు 11 మంది బాలికలు హాజరైనారని జిల్లా యువజన, క్రీడల అధికారి జి అశోక్ కుమార్ తెలియజేసినారు. ఎంపికలకు హాజరైన బాలబాలికలు గ్రామీణ ప్రాంతాల్లో నుండి వచ్చిన వారైనను తమకు ఎలాంటి శిక్షణ లేనప్పటికీని చాలామంది బాలబాలికలు ఈ యొక్క పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినారని తెలియజేశారు. సాట్ అబ్జర్వర్ జి అలెగ్జాండర్ ఫ్రాన్సిస్ మాట్లాడుతూ సీట్ల లభ్యత ఆధారంగా అత్యుత్తమ ప్రతిభ చూపిన వారికి క్రీడా వసతి గృహంలో ప్రవేశం కల్పించబడునని సూచించినారు. డివైఎస్ఓ హనుమకొండ గుగులోత్ అశోక్ కుమార్, డిఎస్ఏ కోచ్ లు, కార్యాలయ సిబ్బంది, యువజన కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన ఎమ్మెల్యే అరూరి



**హసన్‌పర్తి, ఆగస్టు 18, మనం న్యూస్ :** హసన్‌పర్తి మండలం అనంత సాగర్ గ్రామానికి చెందిన రామంచ వజ్రమ్మ అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థివ దేహానికి బిఅర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. ఎమ్మెల్యే వెంట వైస్ ఎంపిపి రత్నాకర్ రెడ్డి, సర్పంచ్ అమిత – జీవన్ రెడ్డి, ఉప సర్పంచ్ సాయిలు, గ్రామ పార్టీ అధ్యక్షుడు సురేష్ తదితరులు ఉన్నారు..

# పాపన్న ఆశయాలను కొనసాగిద్దాం

**కాజీపేట, ఆగస్టు 18, మనం న్యూస్ :** పాపన్న ఆశయాలైన బహుజన రాజ్యాన్ని స్థాపించడం కోసం మనమందరం బహుజనులను ఏకంచేయి పట్టుకొనిలని, చిరస్మరణీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గౌని సాంబయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతి సందర్భంగా అయినవోలు మండలం వెంకటాపూర్ గ్రామంలో పాపన్న జయంతి వేడుకలు గీత కార్మిక సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సొసైటీ అధ్యక్షులు బత్తిని



నాగరాజు గౌడ్ అధ్యక్షతన నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గౌని సాంబయ్య గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి, సోషల్ మీడియా ఇంచార్జ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాపన్న ఆశయాలను కొనసాగించాలని వారు కోరారు. అనంతరం గౌడ సోదరులు నిర్వహించిన బైక్ ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సోసైటి ఉపాధ్యక్షులు మండల కుమార్, పూజారి శ్రీనివాస్, బండి సూరయ్య, బండి వెంకటేశ్వర్లు, పూజారి బిక్షపతి, మండల శ్రీనివాస్, పూజారి రమేష్, గీతా కార్మికులు గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ గృహలక్ష్మి ఇవ్వాలి

**బిజెపి మండల అధ్యక్షుడు ధారావత్ రాజు**

**నర్మెట్ట, జూలై 18, మనం న్యూస్ :** అభివృద్ధి అంటే సొంత పార్టీ నాయకుల కు పథకాలు అందడం కాదని అర్హులైన నిరుపేదలందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు అన్నాడు. మండల కేంద్రం చౌరస్తాలో పార్టీ శ్రేణులతో కలిసి శుక్రవారం రాస్తారోకో నిర్వహించి ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ పాలనలో ప్రజలు అప్పుల పాలైనారని ఉద్యోగాలు లేక యువత రోడ్డున



పడ్డారని తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన లో కేంద్ర ప్రభుత్వం రూ 4466 కోట్లు మంజూరు చేస్తే తెలంగాణ ప్రభుత్వం కేవల రూ 33 వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మాత్రమే నిర్మించింది. అని అవి సైతం బిఆర్ఎస్ నాయకులకి అన్యాయమని అన్నారు పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన నిరుపేదలందరికీ ఇండ్లు మంజూరు చేయాలని గతంలో తెలిపిన విధంగా రూ. 5 లక్షల లబ్ధిదారులకు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో జిల్లా కార్యదర్శి సొక్కం అనిల్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి తోకల శేఖర్, మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ధరావత్ నరేష్, వినోద్, గంగ ప్రభాకర్ రెడ్డి, బీజేవైఎం మండల శాఖ అధ్యక్షుడు పోలురాజు, నక్క సంపత్ రాజబోయిన శ్రీనివాస్ , బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి బై కానీ రంజిత్, దారావత్ రాజు, నాయకులు చెవుల రాజు, మాలోతు నాగేష్, పాతూరి నారాయణరెడ్డి, సిద్దులు, కొమురెల్లి, కొర్ర నరేష్, కొమరయ్య బన్నీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న ఆశయం బహుజన రాజ్యంతోనే సాధ్యం

**-శనిగరపు రాజు బీఎస్పీ జిల్లా అధ్యక్షులు**

**నక్కలగుట్ట, ఆగస్టు 18, మనం న్యూస్ :** బహుజన్ సమాజ్ పార్టీ హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హన్మకొండ అంబేద్కర్ సెంటర్ లో యుద్ధ వీరుడు బహుజన రాజు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ఏకశిలా పార్కు నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించి సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల అలంకరించి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జోనల్ మహిళా కన్వీనర్ అడ్లూరి పద్మ హాజరైనారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శనిగరపు రాజు మాట్లాడుతూ ఈ పెత్తందారి దోపిడి వ్యవస్థను అంతమొందించి గోల్కొండ రాజ్యాన్ని పరిపాలించి జమిందార్ల దోపిడిని అరికట్టిన యుద్ధ వీరుడు బహుజన రాజు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాన్ని స్ఫూర్తిగా తీసుకొని తన గ్రామమైన



ఖిలాషాపూర్ నుండి బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బహుజన రాజ్యాధికార యాత్ర ను రాష్ట్రవ్యాప్తంగా సర్వాయి పాపన్న లక్ష్యాన్ని ప్రచారం చేస్తూ సర్వాయి పాపన్న రాజ్యాన్ని నిర్మించడం కోసం అహర్నిశలు తిరుగుతున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని చూసి తెలంగాణ ప్రభుత్వం సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని ఆదేశించడం జరిగింది. ఆర్ఎస్పి యాత్ర చేయడం ద్వారా మాత్రమే ఇది సాధ్యమైందని అన్నారు ఆర్ఎస్పి ప్రశ్నిస్తేనే ఇంత శరవేగంగా నిర్ణయాలు జరిగితే రానున్న రోజుల్లో ఆర్ఎస్పీ ని ముఖ్యమంత్రి చేసుకుంటే బహుజన జాతులన్నీ కూడా అభివృద్ధి చెందుతాయని రానున్న రోజుల్లో ఆర్ఎస్పి ని ముఖ్యమంత్రి చేసుకోవడం కోసం బహుజన జాతులన్నీ కలిసి రావాలని సర్వాయి పాపన్న గౌడ్ ఆత్మను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రూపంలో చూసుకోవాలని పిలుపునిస్తూ ఆర్ఎస్పి ముఖ్యమంత్రి కావడం ద్వారా మాత్రమే సర్వాయి పాపన్న ఆశయం నెరవేరుతుందని శనిగరపు రాజు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ ఇంచార్జిలు అమ్మ సాంబయ్య, పసుల వినయ్ అంబేడ్కర్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ ఎండి మినాజ్, అధ్యక్షులు బొట్ల నితిన్, ఎస్ఎస్యు అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్, సీనియర్ నాయకులు దూడపాక జలేంధర్, నిరంజన్, శనిగరపు రమేష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.